ఏడీఈకి ప్రశంసాపత్రం అందజేస్తున్న సీఎండీ వరుణ్‌రెడ్డి

ఉద్యోగుల్లో పోటీతత్వం ఉండాలి

ఎన్పీడీసీఎల్ సీఎండీ వరుణ్‌రెడ్డి ■ ఉత్తమ అధికారులకు ప్రశంసాపత్రాలు

హనుమకొండ సబర్బన్, జూలై 19 : వినియోగదారులకు అత్యంత నాణ్యమైన సేవలు అందించేందుకు సంస్థలోని ఉద్యోగులు పోటీతత్వంతో పని చేయాలని ఎన్పీడీసీఎల్ సీఎండీ కర్నాటి వరుణ్‌రెడ్డి అన్నారు. కంపెనీ 16 సర్కిళ్లలో ఉత్తమ ప్రతిభ కనబర్చిన అధికారులకు శుక్రవారం నక్కలగుట్టలోని కార్పొరేట్ కార్యాలయంలో సీఎండీ ప్రశంసా పత్రాలను అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అన్ని స్థాయిల ఉద్యోగులు నిబద్ధతతో పని చేస్తే సంస్థకు మంచి పేరు వస్తుందన్నారు. మే నెలకు సంబంధించి హన్మకొండ డీఈ సాంబరెడ్డి, టౌన్ ఏడీఈ మల్లికార్జున్, హనుమకొండ ఏఈ ప్రవీణ్, దామెర ఏఈ రమేశ్, హనుమకొండ సర్కిల్ పరిధిలో బెస్ట్ ఇంప్రూవ్‌మెంట్ అచీవ్డ్ ఐనవోలు ఏఈ పద్మ, వరంగల్ సర్కిల్ పరిధిలో సుబేదారి ఏఈ నవీన్ కుమార్ ప్రశంసా పత్రాలను అందుకున్నారు. కార్యక్రమంలో ఇన్‌చార్జి డైరెక్టర్ మధుసూదన్, సీజీఎం కిషన్, ఎస్ఈ వెంకటరమణ, రూరల్ డీఈ సామ్యానాయక్, పరకాల ఏడీఈ దేవేందర్ తదితరులు పాల్గొన్నారు.

మెడల్స్ సాధించిన పారా అథ్లెటిక్స్ క్రీడాకారులు

పారా అథ్లెటిక్స్‌లో మనోళ్లకు మెడల్స్

హనుమకొండ చౌరస్తా, జూలై 19 : ఈ నెల 15 నుంచి 17 వరకు బెంగళూరులో జరిగిన 13వ పారా అథ్లెటిక్స్ జూనియర్ అండ్ సబ్ – జూనియర్ జాతీయస్థాయి చాంపియన్‌షిప్‌లో ఉమ్మడి జిల్లాకు చెందిన క్రీడాకారులు పతకాలు సాధించారు. వరంగల్‌కు చెందిన అకిరా నందన్ (టీ –38 విభాగం) 2 గోల్డ్ మెడల్స్ (1500, 400 మీటర్ల రన్), నర్సంపేటకు చెందిన లోకేశ్ (ఎఫ్ –47 విభాగం) షాట్‌పుట్‌లో గోల్డ్ మెడల్, డిస్కస్ త్రోలో సిల్వర్ మెడల్ సాధించినట్లు పారా స్పోర్ట్స్ అసోసియేషన్ జనరల్ సెక్రటరీ గాడిపల్లి ప్రశాంత్ తెలిపారు. దివ్యాంగుల సంక్షేమం, కో ఆపరేటివ్ చైర్మన్ వీరయ్య, పారా స్పోర్ట్స్ ప్రెసిడెంట్ సింగారపు బాబు, సంజీవయ్య, కాల్వ అనిల్, చల్లా పవన్, తడ మురళి క్రీడాకారులను అభినందించారు.

రోడ్డు ప్రమాదంలో మహిళ మృతి

ఆత్మకూరు, జూలై 19 : రోడ్డు ప్రమాదంలో మహిళ మృతి చెందిన ఘటన గూడెప్పాడ్ జంక్షన్ వద్ద శుక్రవారం జరిగింది. సీఐ సంతోష్ కథనం ప్రకారం.. గూడెప్పాడ్ గ్రామానికి చెందిన బలభద్ర దినేశ్ తన భార్య భవానీ, కుమారుడు కలిసి వరంగల్‌కు ద్విచక్రవాహనంపై వెళ్లి తిరిగి ఇంటికి వస్తున్నారు. గూడెప్పాడ్ జంక్షన్ వద్ద వెనుక నుంచి లారీ ఢీ కొట్టింది. దీంతో వారు కింద పడిపోయారు. లారీ టైర్ల కింద భవానీ (23) పడడంతో మృతి చెందింది. దినేశ్, బాబుకు స్వల్ప గాయాలయ్యాయి. భర్త ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

మాత్రా క్రమంలో భద్రకాళి అమ్మవారు

వరంగల్, జూలై 19 : భద్రకాళీ శాకంబరీ నవరాత్రోత్సవాల్లో భాగంగా పద్నాలుగో రోజు శుక్రవారం ప్రత్యేక పూజలు చేసి అమ్మవారిని కాళీ క్రమం అనుసరించి ఉదయం ఉత్సవ మూర్తుల్లో ఇచ్ఛాశక్తిని మాత్రా క్రమంలో షోడష క్రమాన్ని అనుసరించి సాయంత్రం జ్ఞానశక్తిని సర్వ మంగళ మాతగా అలంకరించి పూజలు చేశారు. అమ్మవారిని భక్తులు దర్శించుకున్నారు. ఆదివారం భద్రకాళీ శాకంబరీ అలంకరణలో భక్తులకు దర్శనమివ్వనున్నారు. అమ్మవారి అలంకరణకు కూరగాయలు, పండ్లు సమర్పించే భక్తులు శనివారం సాయంత్రం 5గంటల వరకు దేవాలయ కార్యాలయంలో అందజేయాలని ఈవో శేషుభారతి ఒక ప్రకటనలో తెలిపారు.

చదువుతోనే ఏదైనా సాధించగలం : ఎమ్మెల్యే

ఐనవోలు, జూలై 19 : చదువుతోనే ఏదైనా సాధించగలమని వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు అన్నారు. గురువారం మండలంలో ఎమ్మెల్యే పర్యటించారు. ఒంటిమామిడిపల్లి పాఠశాలలో రోటరీ క్లబ్ హనుమకొండ జిల్లా బాధ్యుడు కోరె చంద్రమొగిలి అందజేసిన సైకిళను ముగ్గురు విద్యార్థినులకు పంపిణీ చేశారు. ఒంటిమామిడిపల్లి పాఠశాల బైఫర్గేషన్ సమస్యను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్తానన్నారు. అప్పటి వరకు ఇతర పాఠశాలల్లోని ఉపాధ్యాయులను డిప్యూటేషన్‌లో సర్దుబాటు చేయిస్తానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో హెచ్ఎం ప్రతాప్ రత్నకుమార్, అమ్మ కమిటీ చైర్మన్ సకీనా, తల్లిదండ్రుల కమిటీ చైర్మన్ పెండ్లి నవీన్ తదితరులు పాల్గొన్నారు.

నేడు ఏకశిల పార్కు ఎదుట ఆటోడ్రైవర్ల ధర్నా

హనుమకొండ చౌరస్తా, జూలై 19 : మహిళలకు ఫ్రీ బస్సు పథకంతో ఆటోడ్రైవర్ల పరిస్థితి దయనీయంగా మారిందని, తమ సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ శనివారం ఏకశిల పార్కు ఎదుట ధర్నా చేయనున్నట్లు తెలంగాణ ఆటోడ్రైవర్స్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఇమ్మడిశెట్టి రాజు తెలిపారు. శుక్రవారం హనుమకొండలోని ప్రెస్‌క్లబ్‌లో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఆటోడ్రైవర్లకు రూ.వెయ్యి కోట్లతో ప్రత్యేక కార్పొరేషన్ ప్రకటించాలని డిమాండ్ చేశారు. సమావేశంలో తాడు నాయకులు గౌని రాజు, ఆవుల నవీన్‌కుమార్, మస్కె కరుణాకర్, ఏ అంజయ్య పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

CHANGE OF NAME

I, KORRA RAJESHWARI (New Name), previously called KORRA VEDA SRI (Old Name), R/o. H.No. 3-13, Pegadapally Village, Mahamutharam Mandal, Jayashankar Bhupalpally District- 505503, T.S., India. and solemnly declare.

OLD AGE HOME

★ఒమేగా హోంకేర్: వంట, ఇంటిపని, వృద్ధులకు, పేషెంట్లను, చిన్నపిల్లలను 24 గం॥ చూసుకొనుటకు మీ ఇంటివద్దకే Sr. కేర్‌టేకర్స్‌ని పంపబడును, హైదరాబాద్. 8977639664, 8977639665.
NT-325766

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా వివారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

For Classified Ads
Please Contact...
9182777552 HANAMKONDA
9182777563
9182777618 WARANAGAL
9182777556 JAYASHANKAR BHUPALPALLY
9182777559 MULUGU
9182777135 JANGAON
9182777565 MAHABUBABAD
9182777557

ఎంఈవోపై ఫిర్యాదు

కమలాపూర్, జూలై 19 : మండల విద్యాధికారి రాంకిషన్ రాజుపై పాఠశాల విద్యాశాఖ కమిషనర్‌కు ఫిర్యాదు చేసినట్లు డెమొక్రటిక్ స్టూడెంట్స్ అసోసియేషన్ రాష్ట్ర కన్వీనర్ కామగోని శ్రావణ్ శుక్రవారం తెలిపారు. మండలంలోని సాకేత విద్యా మందిర్‌లో ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా స్కూల్ యూనిఫాం అమ్ముతున్నారని ఎంఈవోకు ఫిర్యాదు చేశామని, యూనిఫాం సీజ్ చేసిన ఎంఈవో స్కూలు యాజమాన్యంతో కుమ్మక్కై డబ్బులు తీసుకోండి.. లేదంటే కేసులు పెడుతామని విద్యార్థి సంఘాలను బెదిరిస్తున్నట్లు ఆరోపించారు. స్కూల్ యాజమాన్యానికి అనుకూలంగా వ్యవహరిస్తున్న ఎంఈవోపై చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.

ప్రత్యేక బస్సు షురూ

హనుమకొండ చౌరస్తా, జూలై 19 : గురు పౌర్ణిమ సందర్భంగా వరంగల్–1 డిపో నుంచి అరుణాచలగిరికి వెళ్లే భక్తుల కోసం ఏర్పాటు చేసిన ప్రత్యేక బస్సును వరంగల్ రీజినల్ మేనేజర్ విజయభాను శుక్రవారం ప్రారంభించారు. స్వామి వారి దర్శనం, గిరి ప్రదక్షిణ శుభప్రదంగా జరగాలని, భక్తులు క్షేమంగా, సౌకర్యంగా వెళ్లి రావాలని కోరారు.

గుడిసెవాసులకు అండగా బీఆర్ఎస్

- హామీలు అమలు చేయని కాంగ్రెస్ సర్కారు
- పేదలకు పట్టాలు ఇచ్చిన ఘనత బీఆర్ఎస్‌దే
- పార్టీ జిల్లా అధ్యక్షుడు వినయ్ భాస్కర్

మీడియాతో మాట్లాడుతున్న వినయ్ భాస్కర్

హనుమకొండ, జూలై 19 : నగరంలోని పేద గుడిసెవాసులకు గ్రేటర్ కార్పొరేషన్ నుంచి వచ్చిన నోటీసులపై ఎమ్మెల్యే నాయిని రాజేందర్ స్పందించాలని బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు దాస్యం వినయ్ భాస్కర్ డిమాండ్ చేశారు. గుడిసె వాలసుకు న్యాయం జరిగే వరకు బీఆర్ఎస్ వారికి అండగా నిలుస్తుందని స్పష్టం చేశారు. శుక్రవారం బాలసముద్రంలోని పార్టీ జిల్లా కార్యాలయంలో ఆయన మాట్లాడారు. మార్పు తెస్తామని తెలంగాణ ప్రజలను నమ్మబలికి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ఒక్క హామీని అమలు చేయలేదని ఆరోపించారు. అలాగే నిరుద్యోగులను రెచ్చగొట్టి మెగా డీఎస్సీ, జాబ్ క్యాలెండర్ అని చెప్పి ఇప్పుడు అక్రమంగా అరెస్టులు చేయడం, హేలనగా మాట్లాడడం బాధాకరమన్నారు. బీఆర్ఎస్‌పై ప్రతీకార చర్యలకు పాల్పడుతున్నదని, బీఆర్ఎస్ అనుబంధ విద్యార్థి సంఘాల నాయకులను సైతం అక్రమంగా అరెస్టు చేస్తూ కేసులు పెడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో కొతల పర్వం కొనసాగుతున్నదని అన్నారు. తెలంగాణలో కేసీఆర్ వ్యవసాయాన్ని పండుగ చేశారని, రైతు బంధు, బీమా, కరెంటు, సాగునీరు అందిస్తే, ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం వాటన్నింటినీ బంద్ చేసిందన్నారు. హామీల అమలులో విఫలం అయినందున ప్రజల దృష్టిని మళ్లించేందుకు కాళేశ్వరం ప్రాజెక్టు, కరెంటు, ఫోన్ ట్యాంపింగ్ అంటూ తప్పుడు ప్రచారం చేస్తోందని ఆరోపించారు. బీసీ కులగణనపై రాష్ట్ర ప్రభుత్వం కాలయాపన చేస్తోందన్నారు. స్థానిక సంస్థల్లో 27 శాతం ఉన్న బీసీ రిజర్వేషన్‌ను 47శాతం పెంచుతామని చెప్పి, కులగణన చేయకుండా స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించడమంటే బీసీలను మోసం చేయడమేనని విమర్శించారు. రుణమాఫీ అంటూ రైతులను అయోమయానికి గురి చేసిందని, గత బీఆర్ఎస్ ప్రభుత్వం రుణ మాఫీకి రూ.17వేల కోట్లు ఖర్చు చేస్తే, ప్రస్తుత ప్రభుత్వం కేవలం రూ.7,600 కోట్లు మాత్రమే ఇచ్చిందని, ఇది ఎలా సాధ్యమని ప్రశ్నించారు. గత ప్రభుత్వం ఇచ్చిన నోటిఫికేషన్ల ఆధారంగా 30వేల ఉద్యోగాలు ఇచ్చినట్లుగా రుణ మాఫీ ప్రక్రియ కొనసాగుతోందన్నారు. గతంలో మంజూరైన పనులను కాంగ్రెస్ ప్రభుత్వ పనులుగా చిత్రీకరించి ప్రజలను మోసం చేస్తున్నారని ఆరోపించారు. పేద గుడిసె వాసులకు పట్టాలు ఇచ్చిన ఘనత బీఆర్ఎస్‌దేనన్నారు. 75 సంవత్సరాలు పాలించిని కాంగ్రెస్ పేదలకు పట్టాలు ఇవ్వలేదన్నారు. పది సంవత్సరాల పాలనలో ఏనాడు పేదవాడి గుడిసెల జోలికి బీఆర్ఎస్ ప్రభుత్వం వెళ్లలేదన్నారు. పేదల పక్షాన ఉండాల్సిన ఎమ్మెల్యే నాయిని గుడిసె వాసులను భయభ్రాంతులకు గురిచేస్తున్నారని అన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ఇందిరానగర్, లష్కర్‌సింగారం, సాయినగర్ ప్రాంతాల్లో గుడిసె వాసులకు సీపీఎం, సీసీఐ, ఇతర సంఘాల నాయకుల ఆధ్వర్యంలో పట్టాలు అందించామని తెలిపారు. కాంగ్రెస్ పార్టీది ప్రజా పాలన కాదని.. ప్రజలపై దౌర్జన్య పాలన నడుస్తున్నదన్నారు. గతంలో మంజూరైన నిధులకు సంబంధించిన పనులను ఆపేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం ప్రయత్నిస్తున్నదని 4వ డివిజన్ కార్పొరేటర్ బొంగు అశోక్ యాదవ్ చెప్పారు.

ప్రెస్‌మీట్‌లో విద్యుత్ కోత..

బీఆర్ఎస్ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న క్రమంలో కరెంటు పోయింది. దీనిపై స్పందించిన వినయ్ భాస్కర్ మాట్లాడుతూ.. కాంగ్రెస్ పాలనలో ప్రతి నిత్యం విద్యుత్తు కోతలు జరుగుతున్నాయని, దీంతో సామాన్య ప్రజలు, వ్యాపార వర్గాలు ఇబ్బందులు పడుతున్నారన్నారు. సమావేశంలో కుడా మాజీ చైర్మన్ మర్రి యాదవరెడ్డి, వరంగల్ పశ్చిమ నియోజకవర్గ కో ఆర్డినేటర్ పులి రజినీకాంత్, కార్పొరేటర్లు చెన్నం మధు, మాజీ కార్పొరేటర్ జోరిక రమేశ్, రామ్మూర్తి, విజయ్ ప్రకాశ్‌రెడ్డి, బుద్ధె వెంకన్న, ప్రణయ్ పాల్గొన్నారు.

డీఎంహెచ్‌వో సాంబశివరావు బదిలీ

వరంగల్, జూలై 19 : హనుమకొండ డీఎంహెచ్‌వో సాంబశివరావు బదిలీ అయ్యారు. ఆయనకు వరంగల్ డీఎంహెచ్‌వోగా పోస్టింగ్ ఇచ్చారు.

జీఎంహెచ్ ఆర్ఎంవో సారంగం..

హనుమకొండ చౌరస్తా : హనుమకొండ ప్రభుత్వ ప్రసూతి ఆస్పత్రి(జీఎంహెచ్) ఆర్ఎంవో సారంగం మహబూబాబాద్ డిప్యూటీ డీఎంహెచ్‌వోగా బదిలీ అయ్యారు. మహబూబాబాద్ డిప్యూటీ డీఎంహెచ్‌వో అంబరీష్ బదిలీపై జీఎంహెచ్ ఆర్ఎంవోగా రానున్నారు.

1 నుంచి నూతన సెక్యూరిటీ సర్వీసెస్

హనుమకొండ చౌరస్తా, జూలై 19 : కాకతీయ విశ్వవిద్యాలయ క్యాంపస్ కాలేజీలు, ఖమ్మం, కొత్తగూడెం పీజీ సెంటర్లలో ఆగస్టు 1 నుంచి నూతన సెక్యూరిటీ సర్వీసెస్ ఏర్పాటు చేస్తున్నట్లు రిజిస్ట్రార్ మల్లారెడ్డి తెలిపారు. కేయూ ఇన్‌చార్జి వీసీ వాకాటి కరుణ ఆదేశాల మేరకు సెక్యూరిటీ వ్యవస్థను ఏర్పాటు చేస్తున్నట్లు వెల్లడించారు. విశ్వవిద్యాలయ పరిధిలోని అన్ని కాలేజీల్లో 133 మంది శిక్షణ పొందిన సెక్యూరిటీ సిబ్బంది, ఆరుగురు పర్యవేక్షకులను 11 నెలల కాలానికి నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేసినట్లు తెలిపారు. సెక్యూరిటీ సంస్థ ఎంపికను టెండర్ ప్రక్రియ ద్వారా విశ్వవిద్యాలయ కమిటీ ఎంపిక చేసిందన్నారు. అభివృద్ధి అధికారి వాసుదేవరెడ్డి, ఫైనాన్స్ ఆఫీసర్ తోట రాజయ్య, సహాయ రిజిస్ట్రార్ ప్రణయ్‌కుమార్, సూపరింటెండెంట్ శ్రీనివాస్ ఉన్నారు.

ఇండ్ల పట్టాలు ఇవ్వాలి

న్యూశాయంపేట, జూలై 19 : న్యూశాయంపేటలో బండకొట్టి జీవనోపాధి కోల్పోయిన మాదిగలకు ఇళ్ల పట్టాలు ఇచ్చి ప్రభుత్వం ఆదుకోవాలని ఎంఎస్పీ జాతీయ నాయకులు మంద కుమార్ కోరారు. న్యూశాయంపేటలోని కందుల బండ వద్ద శుక్రవారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. సమావేశంలో ఎంఆర్పీఎస్ జిల్లా అధ్యక్షుడు గద్దల సుకుమార్, రాష్ట్ర ఉపాధ్యక్షుడు జన్ను దినేశ్ తదితరులు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న దామోదర్

మహిళల్లో చైతన్యమే సాధికారత

సర్వోదయ యూత్ ఆర్గనైజేషన్ కార్యదర్శి పల్లెపాడు దామోదర్

ఆత్మకూరు, జూలై 19 : మహిళల్లో చైతన్యమే సాధికారత అని సర్వోదయ యూత్ ఆర్గనైజేషన్ కార్యదర్శి పల్లెపాడు దామోదర్ అన్నారు. శుక్రవారం ఆత్మకూరులో మండల స్థాయి స్వయం సహాయక సంఘం లీడర్లకు లింగాధారిత హింసపై శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. సర్వోదయ సంస్థ ప్రత్యేకంగా మహిళల కోసం ఎన్నో కార్యక్రమాలు చేపడుతున్నదన్నారు. ఉమ్మడి వరంగల్ జిల్లాలో సంస్థ సమస్యల్లో ఉన్న 27వేల కుటుంబాలకు సాహకారం అందించిందన్నారు. అనంతరం ఎంపీడీవో శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడుతూ.. మహిళలు కుటుంబం నుంచి వివక్షను నివారించి, ఆడవారి ప్రాధాన్యతను చెప్పే విధంగా ఉండాలన్నారు. కార్యక్రమంలో అడ్వకేట్ గోపు వనజ, ప్రాజెక్టు మేనేజర్ కవిరాజ్, ట్రైనింగ్ కో ఆర్డినేటన్ ఇందిర, ఫీల్డ్ ఆఫీసర్ చాపర్తి రవీందర్, క్లస్టర్ కో ఆర్డినేటర్ శ్రీలత, సఖీ కేస్ వర్కర్ వినీల తదితరులు పాల్గొన్నారు.

డీఎం సురేశ్‌ను సన్మానిస్తున్న హైర్‌బస్ ఓనర్లు

ప్రభుత్వ ఉద్యోగులకు బదిలీలు తప్పవు

హనుమకొండ చౌరస్తా, జూలై 19 : ప్రభుత్వ ఉద్యోగులకు బదిలీలు బాధ కలిగించినా, బాధ్యతతో వెళ్లక తప్పదని వరంగల్–2 డీఎం సురేశ్ అన్నారు. శుక్రవారం హైర్‌బస్ ఓనర్ల ఆధ్వర్యంలో బదిలీపై వెళ్తున్న సురేశ్‌ను సన్మానించారు. హైర్‌బస్ ఓనర్ల రాష్ట్ర అధ్యక్షుడు మధుకర్‌రెడ్డి, రీజియన్ అధ్యక్షుడు మారిపల్లి రామిరెడ్డి, డిపో అధ్యక్ష, కార్యదర్శులు శ్రీనివాస్‌రెడ్డి, పర్వేజ్, సదానందం, షఫీ, హబీబుద్దీన్, లింగారెడ్డి తదితరులు ఉన్నారు.

బీఆర్ఎస్వీ నాయకుల అరెస్టు

సుబేదారి, జూలై 19 : కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో ఇచ్చిన జాబ్ క్యాలెండర్ అమలు చేయాలని, డీఎస్సీ, గ్రూప్–2 పరీక్షలు వాయిదా వేయాలని నిరుద్యోగులు కొద్ది రోజులుగా చేస్తున్న పోరాటానికి మద్దతు పలికిన బీఆర్ఎస్వీ నాయకులను హనుమకొండ పోలీసులు శుక్రవారం అరెస్టు చేశారు. కేయూ బీఆర్ఎస్వీ అధ్యక్షుడు బైరపాక ప్రశాంత్, వరంగల్ జిల్లా కోఆర్డినేటర్ పిల్లల నాగరాజు, యూఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి బానోత్ రాజేశ్‌నాయక్‌ను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు.

పోలీసులు అరెస్ట్ చేసిన విద్యార్థులు

అరెస్టులతో పోరాటాన్ని ఆపలేరు..

కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే రెండు లక్షల ఉద్యోగాలు కల్పిస్తామని జాబ్ క్యాలెండర్‌తో నిరుద్యోగ యువకులను మభ్యపెట్టి ఓట్లు దండుకుందని, అధికారంలోకి వచ్చి 7 నెలల అవుతున్నా ఒక్క ఉద్యోగం కూడా భర్తీ చేయకుండా సీఎం రేవంత్‌రెడ్డి యువతను మోసం చేశాడని బైరపాక ప్రశాంత్, బీఆర్ఎస్వీ కేయూ అధ్యక్షుడు ఆరోపించారు. డీఎస్సీ వాయిదా వేయాలని నిరుద్యోగుల చేస్తున్న పోరాటాన్ని పోలీసులతో అణిచి వేస్తున్నారని, పోరాటాలు అనేవి తెలంగాణ విద్యార్థి లోకానికి కొత్త కాదని, 2లక్షల ఉద్యోగాలు భర్తీ చేసే వరకు నిరుద్యోగులకు బీఆర్ఎస్వీ మద్దతుగా ఉంటుందని తెలిపారు.

ముందస్తు అరెస్టులు అక్రమం..

శాయంపేట : ముందస్తు అరెస్టులు అక్రమమని టీఆర్ఎస్వీ రాష్ట్ర నాయకుడు కొమ్ముల శివ అన్నారు. పోలీసులు అర్ధరాత్రి రెండు గంటలకు శివను అరెస్టు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాష్ట్రంలో దుర్మార్గమైన ప్రభుత్వం కొనసాగుతోందన్నారు. డీఎస్సీ ఉద్యోగాలు పెంచాలని శాంతియుతంగా అడుగుతుంటే అక్రమ అరెస్టులు చేయడం సరికాదన్నారు.

జాబ్‌మేళాకు అనూహ్య స్పందన

హనుమకొండ చౌరస్తా, జూలై 19 : హనుమకొండలోని ప్రభుత్వ వృత్తివిద్య జూనియర్ కాలేజీలో నిర్వహించిన జాబ్ మేళాకు అనూహ్య స్పందన లభించింది. ప్రభుత్వ, ప్రైవేటు సంస్థల నుంచి 12 మంది ప్రతినిధులు పాల్గొని 200 మంది అభ్యర్థులను అప్రెంటిస్‌షిప్‌కు ఎంపిక చేసుకున్నారని ప్రిన్సిపాల్ బెడదం శ్రీనివాస్ తెలిపారు. ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఆర్డీఎస్డీఈ ట్రైనింగ్ ఆఫీసర్ విజయకుమార్ మాట్లాడుతూ.. అప్రెంటిస్‌షిప్ సమయంలో విద్యార్థులకు కేంద్ర ప్రభుత్వ సాంకేతిక శిక్షణ నైపుణ్య సంస్థ ద్వారా నెలకు రూ.7వేలు ఉపకార వేతనంగా చెల్లిస్తామని తెలిపారు. స్టేట్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఒకేషనల్ ఎడ్యుకేషన్ రీడర్ రమేశ్, హనుమకొండ జిల్లా ఇంటర్ విద్యాధికారి గోపాల్, అప్రెంటిస్‌షిప్ మేళా కో కన్వీనర్ మాధవరావు, జనగామ జిల్లా ఇంటర్ విద్యాధికారి శాగంటి శ్రీనివాస్, ప్రభుత్వ జూనియర్ కాలేజీ ప్రిన్సిపాల్ ధర్మేంద్ర, ప్రభుత్వ వృత్తివిద్యా జూనియర్ కాలేజీ రిటైర్డ్ ప్రిన్సిపాల్ దివాకర్, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారులు ప్రవీణ్‌కుమార్, వీ శ్రీనివాస్, అధ్యాపకులు విష్ణుకాంత్, రాజేంద్రప్రసాద్, శంకర్, విజయ్‌కుమార్, ఖాదర్ బాబా, రవి, సమ్మయ్య, దిలీప్, రేణు క, పరమేశ్వరి, జయపాల్, భిక్షం పాల్గొన్నారు.

హాస్టల్ ఏర్పాటుకు ప్రతిపాదనలు పంపించాలి

అడిషనల్ కలెక్టర్ రాధికాగుప్తా

హనుమకొండ చౌరస్తా, జూలై 19 : రీజినల్ స్పోర్ట్స్ హాస్టల్‌లో ఉండే బాలబాలికల కోసం నూతన వసతి గృహం ఏర్పాటుకు ప్రతిపాదనలు పంపించాలని అడిషనల్ కలెక్టర్ రాధిక గుప్తా అన్నారు. హనుమకొండలోని జేఎన్ఎస్‌ను శుక్రవారం ఆమె పరిశీలించారు. స్టేడియంలోని వసతులను డీవైఎస్‌వో గుగులోత్ అశోక్‌కుమార్‌ను అడిగి తెలుసుకున్నారు. అనంతరం జిమ్నాస్టిక్, ఇండోర్ స్టేడియాన్ని పరిశీలించి క్రీడాకారులతో ముచ్చటించారు. బెంగళూరులో ఇటీవల జరిగిన పారా జూనియర్ నేషనల్ చాంపియన్‌షిప్ పోటీల్లో 400, 1500 మీటర్ల పరుగు పందెంలో స్వర్ణపతకం సాధించిన జేఎన్ఎస్ క్రీడాకారుడు అభిలానందన్‌ను అడిషనల్ కలెక్టర్, డీవైఎస్‌వో, అథ్లెటిక్స్ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి సారంగపాణి సన్మానించారు. డీఎస్ఏ కోచ్ శ్రీమాన్‌ను అభినందించారు.

పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలి

హసన్‌పర్తి/ఆత్మకూరు, జూలై 19 : మండలంలోని ప్రతి జీపీలో పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని మండల స్పెషల్ ఆఫీసర్ మేన శ్రీను అధికారులను ఆదేశించారు. అనంతరం జయగిరిలోని గ్రామ పంచాయతీ కార్యాలయం, అంగన్‌వాడీ సెంటర్, ప్రభుత్వ పాఠశాలను శుక్రవారం ఆయన పరిశీలించి పాఠశాల ఆవరణలో మొక్కలు నాటారు. కార్యక్రమంలో ఎంపీడీవో ప్రవీణ్ కుమార్, ఏపీవో విజయలక్ష్మి, గ్రామ సెక్రటరీ వెంకన్న, అంగన్‌వాటీ టీచర్ విజయ, శ్రీధర్ పాల్గొన్నారు. ఆత్మకూరు మండలం పెద్దాపురం ఎంజేపీ గురుకుల పాఠశాలలో వన మహోత్సవంలో భాగంగా ప్రిన్సిపాల్ అనిత ఉపాధ్యాయులు, విద్యార్థులతో కలిసి 200 మొక్కలను నాటారు.

మొక్క నాటుతున్న ప్రిన్సిపాల్ అనిత

దరఖాస్తులు పారదర్శకంగా నమోదు చేయాలి

- గ్రేటర్ కమిషనర్ అశ్విని తానాజీ వాకడే
- పౌర సేవా కేంద్రం తనిఖీ

వరంగల్, జూలై 19 : ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఆమలు చేస్తున్న ఆరు గ్యారెంటీల దరఖాస్తుల సవరణను పారదర్శకంగా నమోదు చేయాలని గ్రేటర్ కమిషనర్ అశ్విని తానాజీ వాకడే సిబ్బందిని ఆదేశించారు. శుక్రవారం కార్పొరేషన్ ప్రధాన కార్యాలయంలోని ప్రజాపాలన దరఖాస్తుల కేంద్రాన్ని ఆమె తనిఖీ చేశారు. దరఖాస్తుదారులతో కమిషనర్ కాసేపు మాట్లాడారు. దరఖాస్తులు, వినతులను త్వరగా పరిష్కరించాలన్నారు. బల్దియా కార్యదర్శి విజయలక్ష్మి, అధికారులు ఉన్నారు.



మాట్లాడుతున్న కమిషనర్ అశ్విని తానాజీ వాకడే

మహిళా శక్తి పథకంపై అవగాహన కల్పించాలి

స్వయం సహాయక సంఘాల సభ్యులకు మహిళా శక్తి పథకంపై అవగాహన కల్పించాలని గ్రేటర్ కమిషనర్ అన్నారు. బల్దియా కౌన్సిల్ హాల్‌లో శుక్రవారం బ్యాంకర్లు, మెప్మా అధికారులతో నిర్వహించిన సమావేశంలో ఆమె మాట్లాడుతూ.. ఫుడ్ ప్రాసెసింగ్, క్యాటరింగ్ ఈవెంట్స్, కన్‌స్ట్రక్షన్ మెటీరియల్ రంగాల్లో ఎదగడానికి ప్రభుత్వం బ్యాంకుల ద్వారా ఆర్థిక సహాయం అందజేస్తున్నదన్నారు. బల్దియా పరిధిలో 600 మంది మహిళలకు రుణాలు అందించాలన్నారు. సమగ్ర ప్రణాళికలు రూపొందించి వారంలోగా రుణం గ్రౌండ్ అయ్యేలా చూడాలని మెప్మా అధికారులను ఆదేశించారు. తొలి దశలో బ్యాంకర్లు రూ.32 కోట్ల రుణం అందజేస్తారన్నారు. సమావేశంలో ఎస్ఈ కృష్ణారావు, టీపీఆర్‌వో కోలా రాజేశ్‌కుమార్ గౌడ్, ఎల్ఎండీ రాజు, శ్రీనిధి మేనేజర్ ఆశోక్, టీఎంసీ రమేశ్ పాల్గొన్నారు.

వర్షాలపై అప్రమత్తంగా ఉండాలి

వర్షాలపై అధికారులు, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కమిషనర్ అన్నారు. బల్దియాలో ఏర్పాటు చేసిన కంట్రోల్ రూంను ఆమె తనిఖీ చేశారు. ప్రజలు బల్దియా టోల్ ఫ్రీ నంబర్‌ను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. భారీ వర్షాలు పడుతాయని వాతావరణ శాఖ హెచ్చరికల నేపథ్యంలో లోతట్టు ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు.